**Justice Movement of India**

Educate. Empower. Encourage. Engage

# హద్దులు దాటిన అన్యాయాన్ని చూసి చూసి విసిగిపోయారా?

## మార్పు తీసుకురావడం మీ వల్లకావట్లేదు అనిపిస్తుందా?

"అలా అనిపిస్తే మీరు ఒంటరివారు కాదు. మనం ఒక్కటయితే, ఒక పౌరుల ఉద్యమాన్ని నిర్మించి, సమూల మార్పు కోరే వారికి వెలుగుని చూపగలం.

మన అందరి లక్ష్యమైన సంపూర్ణ న్యాయం కొరకై పౌరులను, కార్యకర్తలను, ప్రగతిశీల రాజకీయ నాయకులను, నిపుణులను, సామాజిక సంస్థలను (NGOs), మరియు మేధావులను సంఘటితం చేసే ఒక సామూహిక కృషి మన ఈ ఉద్యమం"




సామాజిక న్యాయం

పర్యావరణ న్యాయం

ఆర్థిక న్యాయం

రాజకీయ న్యాయం

## JMI భావజాలము

- సంపూర్ణ న్యాయం
- ప్రజాస్వామిక వికేంద్రీకరణ
- రాజ్యాంగబద్ధత
- ప్రగతిశీలత

Justice Movement of India

Educate. Empower. Encourage. Engage

# రానున్న 75 సంవత్సరాలు మన దేశ భవిష్యత్తును దర్శించి, నిర్మించటానికి JMI యొక్క కార్యాచరణ ప్రణాళిక

మరింత అవగాహన మరియు భాద్యత కలిగిన పౌర సమాజాన్ని వృద్ధి చేయటం కోసం **సామాజిక కార్యాచరణ** ప్రణాళికను రూపొందించడం జరిగింది. దీన్ని సాధించటానికి, ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన మరియు సామూహిక ప్రవర్తనను నిర్దేశించే రాజ్యాంగ విలువల గురించి ప్రజలకు తెలియజేయాలని, ప్రజలకు వారి హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కలిగించి వారిని బలపర్చాలని ప్రయత్నిస్తున్నాము. ఈ ప్రణాళిక ద్వారా, పౌరులంతా వారి బాధ్యతల గురించి అవగాహన కలిగి ఉండి ఎలాంటి పరిస్థితుల్లో అయినా వాటిని నిబద్ధతతో ఆచరించే ఒక బలమైన మరియు సామరస్యం కలిగిన సమాజాన్ని నిర్మించాలని మా ప్రయత్నం.

స్థానిక సముదయాలను బలపరచడానికి మరియు రాజకీయాలలో ప్రజల యొక్క క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంపొందించటానికి **రాజకీయ కార్యాచరణ** ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ ప్రణాళిక ద్వారా, గ్రామాలు మరియు వార్డ్ల లోని వ్యక్తులను ముందడుగు వేసేలా ప్రోత్సహించి, వారు బాధ్యత కలిగిన రాజకీయ నాయకులుగా ఎదుగుటకు దోహదపడి, స్థానిక స్వయం పరిపాలనను బలపర్చాలని మా ప్రయత్నం. తద్వారా , పరిపాలన యొక్క నిర్ణయాలు తీసుకోవడంలో స్థానికుల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచి, పారదర్శకత, జవాబుదారీతనము, నిష్పక్షపాతము కలిగిన సంస్కృతిని అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది. అంతిమంగా, ఈ విధానం అందరి ఆలోచనలకు విలువ కలిగిన ఒక కలుపుగోలు మరియు భాగస్వామ్య ప్రజాస్వామ్యానికి దారి వేస్తుంది.

**మా వాట్సాప్ గ్రూపులో చేరండి** →


/ jmofindia

justicemovementofindia@gmail.com

https://justicemovementofindia.org/